**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.02.03.2021.**

## టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ బూత్‌లను పరిశీలించిన పోలీస్ కమీషనర్ గారు

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో ది.10.03.2021వ తేదీన మున్సిపల్ కార్పోరేషన్ మరియు ఉయ్యూరు నగర పంచాయతీలకు సంబంధించి ఎన్నికలు జరుగనున్నాయి.

ఎన్నికల సందర్భంగా ది.02.03.2021వ తేదీన విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ బి.శ్రీనివాసులు, ఐ.పి.ఎస్., గారు టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చిట్టి నగర్ చైతన్య కాలేజ్, కె.బి.ఎన్. కాలేజ్, శ్రీ తేలప్రోలు రాజా ఇంగ్లీష్ మీడియం హైస్కూల్, అన్నపూర్ణా హైస్కూల్, సయ్యద్ అప్పలస్వామి కాలేజ్‌ల వద్ద గల పోలింగ్ బూత్‌లను పరిశీలించి అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా, స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు తగిన కట్టుదిట్టమైన రక్షణ చర్యలు తీసుకోవాలని పోలీస్ సిబ్బంది మరియు అధికారులకు పోలీస్ కమీషనర్ గారు అదేశాలు జారీ చేయడం జరిగింది.

పోలీస్ కమీషనర్ గారి వెంట లా & ఆర్డర్-2 ఏ.డి.సి.పి. శ్రీ సి.హెచ్.లక్ష్మీపతి, వెస్ట్ ఏ.సి.పి. శ్రీ కె.హనుమంతరావు, టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎమ్.డి.ఉమర్, ఎస్.ఐ.లు మరియు రెవిన్యూ అధికారులు, సిబ్బంది వున్నారు.

--xx--